# కడలి అంచు

విహారి * సాలోమోహన *



పట్టాభిగారికి యవ్వనం అంకురిస్తోంది. వయస్సు అరవై ఏళ్ళపాటు పెరిగి పెరిగి అక్కణ్ణుంచీ వెనక్కు నడుస్తోంది ఆయన విషయంలో. లేకుంటే మీసాల కా పంగులా. సంపెంగ నూనెలా ఏం? ఆ వేషమేం?' —

"పేరుగొప్ప, ఊరుదిబ్బ అన్నట్లు, పేరుకు పెద్ద రిటైర్డు ఇంజనీరు. లక్షాధికారేగాని— బుద్ధి మాత్రం కిలుం పట్టిపోయింది, లేకుంటే మగనాలి చంద్రమ్మతో ఆ సహజీవన మేం?"-

"జీవన విధానాల్ని గురించీ; క్రమశిక్షణ, ఋజు ప్రవర్తనలను గురించీ పదిమందికీ చెప్పే పెద్ద మనిషే- కూతుర్నీ కొడుకుల్నీ భ్రష్టులుగా కాకుండా చేయలేకపోయాడు"—

పట్టాభిగారిని గురించి ఊళ్లో వాళ్లందరి నోట వినవచ్చే మాటలు. యివి!

కాని రంగయ్య నోటవెంట ఎప్పుడు విన్నా ఆయన్ని గురించి వెలువడేది ఒక్కటి ఒక్క-మాట- 'పట్టాభిగారు' ధర్మరాజు అని.

రంగయ్య పట్టాభిగారింటి విశ్వాసపాత్రుడు, విధేయుడూ ఆయన సేవకుడు-గడిచిన ముప్పై ఏళ్ళనుంచీ.

రంగయ్య భార్య చంద్రమ్మ!

ఎవరు ఎవరికీ బహిః ప్రాణమో తెలుసుకో లేని అనుబంధం చంద్రమ్మదీ పట్టాభిగారిదీను.

భార్యను గురించి ఊళ్ళోవాళ్ళ రకా రకాలైన మాటలు విన్నప్పటికీ, రంగయ్యకు యజమానిమీద ఏనాడూ కించిత్తు శంక, సందేహమూ కలగలేదు. పైగా లోకులు కాకులు బాబయ్యా, ఏదేవో అనుకుంటూ వుంటారు, నా భార్య నిజాయితీ నా కెరిక లేదా ? అనేది రంగయ్య ప్రశ్న.

ఇది ప్రజల దృష్టిలోపమో, లేక రంగయ్యకు పట్టాభిగారంటే ఉన్న ఎనలేని భక్తి విశ్వాస గౌరవాలకు నిదర్శనమో తేల్చుకోలేక సతమతమవుతూ వుంటాడు కేశవరావు.

కేశవరావు పట్టాభిగారి మేనల్లుడు !

అతనీమధ్య డిటెక్టివ్ పుస్తకాలు అతిగా చదువుతున్నాడు. ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగించి పట్టాభిగారి వ్యక్తిత్వాన్నీ, మనస్తత్వాన్నీ తెలుసుకోవాలని ఉబలాటపడటమే కాకుండా, పుట్టగానే తన భార్యగా కేటాయించబడిన హేమసుందరి ఈమధ్య ఎవరితో రహస్య ప్రణయ కలాపం జరుపుతూ వుందో తేల్చాలనికూడా

పట్టుదల వహించాడు.

కేశవరావు కథలు వ్రాయాలని తాపత్రయ పడుతున్న ఔత్సాహిక రచయిత కూడా!

హేమసుందరి పట్టాభిగారి ఏకైక పుత్రిక. ఆ అమ్మాయి 'రంభా రాగిణీ రత్నమేఖల' కాకపోయినా అందగత్తే! పట్నంలో పట్టభద్రురాలై, తండ్రితోపాటు పల్లెకువచ్చి, తోచీ తోచనట్లున్న కాలాన్ని ఊహల ఊయల లూగుతూ గడుపుతున్న కన్నె.

హేమకు బావ కేశవరావు గడ్డముక్కంటే అసహ్యం. తను కాలేజీలో చదివిన రోజుల్లో ఆ గడ్డముక్కున్న గిరాకీ అంతా యింతా కాదని, అనేక రకాలైన కథల్ని వల్లెవేస్తూ వుండే 'పూవింటిదొర' (అతని దృష్టిలోనే!) సదరు కేశవరావు?

తల్లి తండ్రీలేని కేశవరావును పెంచి పెద్ద చేసే బాధ్యతని నెత్తిన పెట్టుకున్న రోజున పట్టాభిగారికీ సమస్య మనసులోమెదలకపోలేదు. "అఁ కానిద్దు. అంత దూరంవస్తే వాళ్ళూ వాళ్ళేతేల్చుకుంటారులెమ్మని సరిపెట్టుకున్నారు.

ఇలా ఎదురైన ప్రతి సమస్యనీ తనకుతాను ఏదో ఒక సమాధానం చెప్పుకుని ప్రక్కకు నెట్టి వేస్తూ వుండేవాడు- ఆ రోజుల్లో పట్టాభి.

తనలోని ఆ వుదాసీనతే ఈనాడు తన మనస్సును తినివేస్తున్నదనీ, హృదయాన్ని పిండుతున్నదనీ పట్టాభిగారు గ్రహించారు. కాని తీరా ఈ బాధ మొదలైన తర్వాత ఎవరిమీద ఏ చర్యా తీసుకోనని మొండికేస్తున్నది గుండె. తనతత్వం పూర్తిగా మారిపోయిందనీ, ఇప్పుడు తాను ప్రతి చిన్న విషయాన్ని గురించీ ఎక్కువగా ఆలోచించి బాధపడుతున్నాననీ తెలుసు పట్టాభిగారికి.

అసలీ పట్టాభిగారంటే ఆ వ్యధిత హృదయమే!

అయనకున్న ముఖ్యమైన వ్యధ, బాధ—పిల్లల్ని గురించీ, పదిమందీ మాట్లాడుకునే మాటల్ని గురించే. ఆయనకు కొడుకులమీదా, కూతురుమీదా అమితమైన నమ్మకమున్నా పదుగురి మాటలకు హృదయంలో శంకలు మొలిచి ఆలోచనలను పురిగొల్పుతాయి.

మనసు కలతజెంది మనసులో లేనప్పుడు పరధ్యానంగా డొంకవెంట నడుస్తూ పొలానికి రావటం అలవాటయింది పట్టాభిగారికి. ఆ అలవాటు ప్రకారం ఈవేళా పొలానికివచ్చి గున్న మామిడి చెట్టునీడన వాలుకుర్చీలో కూర్చున్నారాయన.

ప్రకృతినిచూసి పరవశించే కళాభిజ్ఞతకలిగిన పట్టాభిగారికి ఆ పరిసరాలు కొంత బాధని ఉపశమింపజేస్తూ వుంటాయి. అయినా అక్కడజరిగే కొన్ని సంఘటనలు ఆయన మనస్సును గతంలోకిత్రోసి స్మృతుల్ని బయటకులాగి వేధిస్తూ వుంటాయి. ఈవేళ అదే జరిగింది.

వంకతాటిమాటున పైపంచె పరచుకుని కూర్చున్న ఎంకీ, నాయుడు బావవంటి ఓ జంట నవ్వుల పువ్వులు రువ్వుకుంటూ సరసాలాడుకుంటున్నారు.

యువకుడి చిలిపి పనికి చిరుకోపా న్నభినయించి ప్రక్కకు తిరిగి కూర్చుంది యువతి. అతడు ఆమెను లాలించసాగేడు.

—పట్టాభిగారు కూర్చున్న ప్రదేశానికో వందగజాల్లో వున్న తాటితోపులో ఆయనకు కనిపించిన దృశ్యం యిది!

సన్నగా నవ్వుకుని ప్రక్కకు తిరిగేరాయన! 'ఈ ముసిలోడు పసిగడ్తున్నాడని గమనించటం లేదు పాపం' అనుకునే సరికి మీసాల మీదికి పోయింది కుడిచేతి బొటనవేలు!

ఊళ్లోవాళ్ళ పరామర్శలు గుర్తుకొచ్చినై.

అరవై ఏళ్లొచ్చినా, అక్కడక్కడా మీసాల్లో నల్లవెంట్రుక లుండటం తనదోషమా? వేషంలో శుభ్రతని పాటించటమూ నేరమే? కాయశరీరం వాలిపోక, పాలిపోక, ముడతలు పడకపోవటమూ వింతేనా?

"ఎవరికి తోచినవిధంగా వాళ్ళనుకుంటూ ఉంటారు—ఏం మనుషులో?' మెల్లగా అనుకున్నారు.

దూరంగా కూర్చున్న జంటను తలచుకునే సరికి వయసులోని సంఘటనలు కళ్ళముందు మెదిలినై.

శాంతతో తాను గడిపిన ప్రతిక్షణమూ తన జీవితంమీద చెరగని ముద్ర వేసింది. ఎన్నెన్ని వింత వింత అనుభవాలు! జీపు చెడిపోతే అరణ్యమధ్యంలో గడిపిన ఆ రాత్రి......

తలచుకుంటే శరీరం పులకించి నరాలు జివ్వుమంటున్నాయి ఈవేళకూడా. ప్రక్కన ఉన్నశాంతనుచూస్తూ, పండు వెన్నెల పెట్టే బాధని సహించలేక...తను...సిగ్గు పడుతూనే...

ఆ ఉద్రేకం, ఉద్వేగం అలాంటివి! అంతకు మించిన సరసమూ, సంఘటనా కాబోవు-తన కళ్ళముందు జరుగుతున్నవి.

ఏభై ఎనిమిదేళ్లు! ఎన్నెన్ని అనుభవాలకు సాక్ష్యం! మూలం!—

శాంత నిజంగా తన పాలిట దేవత. రోజుకు ఇరవై గంటలు పనిచేసి అలసిపోయిన శరీరానికి శాంత చిరునవ్వే దివ్యౌషధమైంది; తండ్రి పోతూ పోతూ రెండు తరాలకు సరిపోయే ఆస్తిని మిగిల్చిపోతే — గుప్పుమన్న దాయాదుల పగల సెగలమధ్య వేగిన హృదయానికి శాంత సలహాయే అమృతపు చిలకరింపయింది. రోజుల తరబడీ, నెలల తరబడీ క్యాంపులంటూ తిరిగే ఉద్యోగి మనస్సులో— ఏనాడో—నూటికి కోటికి ఒకనాడు—పిల్లల్ని గురించి ఉద్భవించిన ఆలోచనకూ శాంత స్వరూపమే కొండంత ధైర్యమయింది!

శాంత పోతూ పోతూ తన మనశ్శాంతిని తీసుకుపోయింది.

కాని,ఆ వెనువెంటనే తల్లి పోతూపోతూ,తన జీవన గమనాన్నే మార్చివేసే కఠోరమైనసంఘటనని. మ్రింగలేని గరళాన్ని-తన గొంతునొక్కిపోయింది.

ఆనాటినుంచీ చంద్రమ్మకూ తనకూ విడదీయరాని అనుబంధ మేర్పడింది,మంచిదనానికి మారుపేరు గనుక రంగయ్య లోకులనేమాటల్ని పట్టించుకోవటం లేదుగాని - లేకుంటే. తన గొంతున పచ్చివెలక్కాయ పడినట్లే!

ఈ జ్ఞాపకాలతో హృదయం బరువెక్కింది, పట్టాభిగారికి.

వాలుగాలికి చెవులబడిన నవ్వుకు ఆలోచన బెదరింది. ఆ జంట లేచి కిలకిలలాడుతూ పొలంగట్టున డొంక వైపు నడుస్తున్నారు. అప్పటికప్పుడే ప్రొద్దు వాటారబోతోంది. సాయం సూర్యుని కాంతి నారింజ రంగుకు తిరిగింది. పక్షులు కిలకిలా రావాలతో గూళ్ళకు చేరుకుంటున్నాయి.

—డొంకమీద పోతున్న జంటను మరోసారి చూసేరు పట్టాభిగారు."చిలకా గోరింకల్లా" వున్నారు — మనస్సు ముచ్చటపడి మెచ్చుకుంది.

ఆయన కళ్ళముందు హేమసుందరీ-కేశవరావూ నిలిచేరు. నా అన్నవాళ్ళు లేని ఏకాకి! పాపం వాణ్ణి అన్యాయం చేయగూడదు" తనలో తాను అనుకునేసరికి, కేశవరావు తనకు



సుబ్బారావు హైద్రాబాదు ఒకసారి వెళ్లాడు. అక్కడ బార్ చూసి ఓ సారి టేస్టు చూద్దామని లోపలకు వచ్చి కొంచెం పెద్ద మోతాదే వేశాడు. కొంత సేపైన తర్వాత అటూ ఇటూ చూసి ఓ కేక పెట్టాడు. 'భూమి గుండ్రంగా వుంది. అది తిరుగుతూ కూడా ఉందని నేను నమ్ముతున్నాను.'

అతిరహస్యంగా, బాధగా ఆవేళ ఉదయం చెప్పిన విషయాన్ని మననం చేసుకోసాగింది మనస్సు.

కేశవరావు ఆనాటి సాయంత్రం హేమ సుందరి ఎలా వుంటుందో ఒక ఊహా చిత్రణ కావించి, అదే మామయ్యకు చెప్పేడు. పట్టాభి కళ్ళముందు అదృశ్యం ప్రదర్శితమైంది.

* * *

హేమసుందరి మనస్సు బాగాలేదు!

లక్షాధికారి పట్టాభిగారి ముద్దులపట్టి మనస్సు బాగాలేదీ సంజవేళ.

కలల అలల మధుర స్పర్శలో పులకించి పోయే పదిహేడేళ్ళ కన్నెమనసు కలతచెందిందీ సమయంలో.

లీలగావీచే చల్లగాలి గుర్తుచేసే మధుర స్మృతుల మత్తులో పరవశించిపోయే బాలామణి మనాసు మనసులో లేదిప్పుడు!

తన జీవన గమ్యం నిర్దేశింప పడుతుందన్న ఈవేళ హేమ మనస్సు ఆందోళన చెందటం సహజం మరి: వలనీ వలపించిన బేలా హృదయం దడదడలాడటమూ అసహజంకాదు. కలతచెందిన మనస్సు ఆలోచనల్ని పెంచుకుని పరిపరి విధాల పరుగులెత్తటమూ అసహజం కాదు.

అసుర సంధ్యలో ఆలోచనల పేరును కూర్చటం ఆరంభించిన హేమ హాల్లో లైటు వెలగటంతో బహిఃప్రపంచంలో పడింది. ఎదురుగా గోడ గడియారం ఏడు గంటలు సూచిస్తోంది. 'ఇంకా ఏడేనా?'— అసహనం బయటపడింది, మంచం మీదనుంచీ లేచి బాల్కనీలోకి వచ్చింది.

చంద్రుడు క్షీణించటం ఆరంభించి మూడు రోజులైంది. మూడురోజులూ మూడు యుగాలుగా గడిపితే, మిగిలిన ఈ రెండు గంటల్లోని సెకన్లు. ఆకాశంలో చుక్కల సంఖ్యలా పెరిగిపోతున్నాయనిపించింది. తల ప్రక్కకు త్రిప్పితే కనిపించిన పొగడచెట్టు హేమ అనుభవాలు చవిచూచిన ఆకులమీద క్రొత్త ఆకుల్ని కప్పీ మరుగున పడేస్తుంది; రెండు గుండెల గుసగుసలు విన్న పూలనీ నేలరాస్తోంది.

ఎంగిలో నెలరాడూ, నీలిమీది పొగడచెట్టూ హేమ సాక్ష్యులు!

మనస్సాక్షిగా తీసుకున్న నిర్ణయాన్ని అగ్ని సాక్షిగా "ఔ" ననిపించే శుభఘడియ ఎప్పుడో వినబోతోందామె, మనసు మనసులో ఎలా వుంటుంది మరి?

"ఔ" ననిపించదలచిన మహత్కార్యానికి ఏమైనా ఆటంకం కలిగితే?— ఈ ప్రత్యామ్నాయ సంభవం పదేపదే ఆమె మనఃపథంలో ఎదురౌతుంటే హేమ మనసు కళకళలాడుతూ ఎలా వుంటుంది? భవిష్యత్తు బంగరుబాట కావాలని కలలుకనే ఏ కన్నెమాత్రం నింపుకుండలా నిబ్బరమెలా వహిస్తుంది?

నిట్టూర్పుల వేడిగాలి చల్లగాలిలో కలసి చిరుచెమటలు పట్టించటంతో చిరాకుపడి, పైట కొంగుతో ముఖం తుడుచుకుని వాలుకుర్చీలో కూర్చుంది హేమ.

దూదిపింజల్లా ఆకాశంలో తేలిపోతున్న మబ్బుతునకలుగాని, బాల్కనీ గోడవారగా అల్లుకుని విరబూసిన సన్నజాజితీవగాని ఆమె దృష్టిని ఆకట్టుకోలేకపోయాయి. పెరటి సరిహద్దులో నిండుగా నిలచిన రసాలంమీద నిలిచినై చూపులు. కొమ్మమీదిగూటివైపు చూస్తుంటే-దాన్ని చేర్చటానికి తొలిరోజుల్లో కోయిలపడిన శ్రమ గుర్తుకొచ్చింది. దానితో పాటే తన ఆశల హర్మ్యాలకు పునాదులు వేసిన ప్రియుమూ గుర్తుకొచ్చేడు. అతనితో ప్రణయం, సాన్నిహిత్యం, సాంగత్యం నెలలు నిండేసరికి కన్నెకు......

పున్నమినాటిరాత్రి చేతచెయివేసి, "మండో నాటికి అమ్మానాన్నలతో పెండ్లిముచ్చట తీర్చే ప్రయత్నం మీదవస్తా"నని బాసచేసిపోయాడు ప్రియుడు. పథకం ప్రకారం తదియనాటిరాత్రి తొమ్మిదింటికి పొగడచెట్టు నీడన అభిసారికగా మారటం హేమకర్తవ్యం!

తదియ, ఈ వేళే మామయ్యా! తనమీద ఆశలుపెంచుకున్న నాకు హేమచేసే అన్యాయం భరించరానిది. పల్లెత్తి మాట్లాడరనే మీ మంచిదనాన్ని ఆసరాగా తీసుకుని హేమ

యింతకు తెగించింది. మీ ఇష్టం. మీరీ కథ నమ్మరని నాకు తెలుసు. అందుకనే ఈ రాత్రి మిమ్మల్ని పిలుచుకు పోయి ప్రత్యక్షంగా ఆ దృశ్యాన్ని మీకు చూపించాలని నిశ్చయించాను. పిల్లల్ని గారాబం చేయటం వాళ్ళ విషయాలు పట్టించుకోకపోవటం కొందరికి సహజమేమో గాని-పరిస్థితి విషమించినప్పుడు చేతులు ముడుచుకు కూర్చోవటం చేతగాని తనమనిపించుకుంటుంది.

*　　*　　*

కేశవుడు భావుకుడు. ఈ మధ్య ఏవో కథలూ, గట్రా నంటూ పిచ్చి పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకే అంత అందంగా అమ్మాయి కథ అల్లగలిగేడు అనిపించి నవ్వుకున్నారు పట్టాభిగారు.

'పిల్లల్ని గారాబం చేయటం......చేతగానితన మనిపించుకుంటుంది'.

కేశవరావు మాటలు చెవుల్లో మార్మోగేయి! ఒక్క మేనల్లుడేగాక, ఊళ్లోవాళ్ళుకూడా తన మీద ఈ అభియోగాన్ని మోపుతారుగాని, వాళ్ళకేం తెలుసు తన — మనోవ్యథ.

తల్లి పోయేనాటికి తెలిసీ తెలియని వయస్సులో ఉన్న పిల్లలు నారాయణ, ప్రభు. హేమంతానేమో 'ఎగ్జిక్యూటివు లైన్'లో తిరిగే ఉద్యోగి. పిల్లల్ని గురించిశ్రద్ధతీసుకోలేకపోయిన మాటవాస్తవమే. సరైన రక్షణా, అదుపుఆజ్ఞలు లేక పెరిగినమాట వాస్తవమే! కాని, తనే వాళ్ళదోలా తయారవటానికి కారకుడంటే మాత్రం బాధపడక తప్పటంలేదు.

ఊళ్ళోవాళ్ళేదో అనుకోటం తప్ప, తన పిల్లలు అంత చెడుగా మారినట్లు తన కనిపించటంలేదు. పైగా వాళ్ళ మంచిదనం మీద తనకెప్పుడూ నమ్మకముంది. కాకుంటే. ఆ ప్రభుగా డొక్కడూ అలా అయిపోయాడు గాని.........

జులాయి వేషాలువేస్తూ రౌడీలా తిరగటం నేర్చిన ప్రభుకు నయానచేసిన హితబోధ చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లయింది. అప్పటికీ ఒకసారి ఇంట్లోనగలు దొంగిలించుకు పోతే, విసుగెత్తి పోలీసులకు అప్పగించాడు. కాని, కన్నకొడుకు గదా! మనసునిలువక మర్నాటికే విడిపించుకువచ్చాడు మూడో నాటికి మామూలుపనే చేశాడువాడు. అప్పటినుంచీవాడి అజాపజా తనకు తెలియదు. 'దొంగవెధవ' అనే బిరుదులు కట్టుకునినలుగురి నోటా 'ఛీ' అనిపించుకున్నాడు వాడు. ఏమైనాడో ఏమో తెలీదుమళ్ళా.తన యింటిగడప త్రొక్కనీయ గూడదని తాను నిర్ణయించుకున్నాడు. కాని, వాడు తనచేత ఆ మాట అనిపించు కోకుండానే అదృశ్యమై పోయాడు.

కనుకొలకుల్లో నీళ్ళు నిలచినై పట్టాభిగారికి. చూపుడు వ్రేలితో తుడుచుకున్నాడు.

నారాయణను గురించి నలుగుతూ నాలుగు రకాలుగా చెప్పుకుంటారు. అతను పేకాటకు



శివరావు కెప్పుడూ ఆఫీసులో నిద్రపోవటం అలవాటు. ఓరోజు ఆఫీసరు అతని సీటుదగ్గ రొచ్చేటప్పటికి శివరావు కునికిపాట్లు పడుతున్నవాడు కంగారుపడి లేచి నిల్చొన్నాడు. ఏహోయ్ శివరావు రేపు ఆదివారంకదా యింటిపనేమైనా ఉందా? అని అడిగాడు ఆఫీసరు. లేదుసార్ అన్నాడు నిద్రమత్తొదిలిపోగా! అయితే రేపు పూర్తిగా నిద్రపో మరేపని చెయ్యక. సోమవారం ఆఫీసులో సరిగ్గా పనిచేదువుగాని అని చెప్పి ఆఫీసరు వెళ్ళిపోయాడు.

బానిసై పోయాడనీ, దానికి అన్నదమ్ముళ్ళ వంటి మరో రెండు వ్యసనాలుకూడా అతన్ని లోబరచుకున్నాయనీ అంటూ వుంటారు. తానీ మాటల్లోని యదార్థాన్ని గమనించాలని ఒకటి రెండుసార్లు ప్రయత్నించాడు. నారాయణ ప్రతిరోజూ పట్నం పోవడానికి "ఏదో ఒక సాకు చెపుతుంటే" అనుమానించి రంగయ్యను వాడి విషయం అడిగేడు. రంగయ్య వాడ్ని గురించి అలాంటి దేమీలేదని తనకు హామీ నిచ్చాడు. కాని, నారాయణ పెళ్ళి పెటాకులు వద్దని మొరాయించినప్పుడు మాత్రం తనకు చాలా బాధ, అతనిప్రవర్తనమీద సందేహమూ కలిగేయి. అయినా చెట్టంత కొడుకును ఏం చేయగలడు?

ఇక హేమ:–హేమ సుందరంటే తనకు ప్రాణంలో ప్రాణం! హేమ శ్రద్ధగా కాలేజీలో చదువుకుంది; తెలివి తేటల్లో చురుకుదనం చూపింది. బుద్ధిమంతురాలు. తల్లిలా గుణవంతురాలై వంశానికి వన్నె తెస్తుందని తన విశ్వాసం అవిశ్వాసానికిఅపశకునాలు చూపుతున్నారు–ఇంట్లో కేశవుడూ .బయటకి అమ్మలక్కలూ! హేమ అంతటి కాని పని చేస్తున్నదని ఎవ్వరు చెప్పినా, తను నమ్మలేడు. అసలా విషయం కలలోకూడా తను వూహించ లేనిది.

హేమను ఈవిషయమై ప్రశ్నించాలని అప్పుడప్పుడూ అనిపిస్తుందిగాని, తీరా ఆమె ఎదుట బడేసరికి ఆ ప్రశ్న తన పెదవిదాటి బయటకి రాదు. దానికికారణం ఆమె కళ్లల్లో గోచరించే అమాయకత్వమూ, నైర్మల్యమే.

'నా తల్లి నాఅంతస్తుకు తగనిపని ఎన్నడూ చేయదు.'

—తృప్తిగా ఊపిరి పీల్చుకున్నారు పట్టాభిగారు. నారాయణ దురలవాట్లు, హేమప్రణయ కవాపం కేవలం ఈర్ష్యాపరుల కట్టుకథలుగానే కనిపించాయి ఆయనకు. కేశవరావు మాటమీద కొంత విలువవున్నా, అతనూ హేమకోసం కలవరిస్తున్నవాడు గనుక, అతిశయోక్తుల్ని సృష్టిస్తున్నాడని సరిపెట్టుకున్నారు పట్టాభిగారు.

చీకటిపడింది!

పట్టాభిగారు లేచి తనకు ఎదురుగా ఏ బైగజాలు నడిచేరు. అక్కడ–పొలానికిమధ్యకు– మూడు సమాధులు – పట్టాభిగారి నమ్మకాలగా ప్రతీకలుగా – నిలిచివున్నాయి. వాటిపైభాగాన నాటబడిన తులసిచెట్లు గాలికి వూగుతున్నాయి. వాటిలో ఎడమవైపు చివరగ లసమాధి ముందుకు వెళ్ళి నిలబడ్డారాయన. చేతులు కట్టుకుని తలవంచి ఏదో వుచ్ఛరించారు. అలాగే మధ్య దాని ముందూ కొన్ని క్షణాలు నిలబడి మూడో దానికి ఎదురుగా వచ్చారు. దానిమీద వున్న తులసివైపు తదేకంగా చూస్తూ, "పిల్లల భవిష్యత్తును గురించి ఏదో దిగులుగా వుంది శాంతా. వాళ్ళను గురించి పదిమందీ పదిరకాలుగా చెప్పుకుంటున్నారు. ఏ అవాంఛనీయ పరిస్థితుల్ని చవిచూడాలో?" అని సన్నగా అనుకున్నారు.

—క్షణాల తర్వాత గట్టువెంట నడక సాగించేరు.

* * *

ఇంటికి తిరిగి వచ్చారన్న మాటేగాని పట్టాభిగారికి కేశవరావు చెప్పిన మాటమీదే వుంది మనస్సు. స్థిమిరంగా కూర్చోలేక పోతున్నారు. ఆయన కెదురుగా వ్యాస పీఠం మీదవున్న భగవద్గీతం ఆయన మనస్సును తన మీద లగ్నం చేసుకోలేక పోతోంది.

"హేమసుందరి నిజంగా అన్యుల్ని ప్రేమించిందా? ప్రేమించటమనది ఒక ఎత్తు, ఆపై పర్యవసానాలు ఒకఎత్తు! కేశవుడు చెప్పినట్లు వ్యవహారం నిజంగానే మరో మెట్లు ముందుకు వెళ్ళిందా?'

"నారాయణ త్రాగుతున్నాడా?'

'లేవని త్రోసిపేస్తున్నా ఇవి తననెందుకిలా వెంటడించి పీడిస్తున్నాయి? గుండెదిటవు చేసుకుని 'నాపిల్లలు ఉత్తములు' అన్న నమ్మకంతో ఉందామన్నా మనస్సు ఎందుకిలా పరుగులు తీస్తున్నది? కన్నవారి బాధ్యతంటే యిదే కాబోలు! లేక తన మనస్తత్వం సునిశితమై మనోవ్యధను కొనితెస్తున్నదా?'

రకరకాల సందేహాలతో వేగి, ఊగిపో సాగింది పట్టాభిగారి హృదయం.

'నేను విన్న రెండూ నిజాలైతే భరించలేను.

కాదు భగవాన్ ! — నిజం కానే కాదు' — దృఢంగా పైకే అనేసి తల విదిల్చేరు.

"ఏ(విటి కానిది ?" ప్రశ్నిస్తూ ప్రవేశించింది చంద్రమ్మ.

"నాకీమధ్య తెలుస్తున్న కొన్ని విషయాలు నిజమో కాదో తేలాల్సివుంది. అవి నిజాలు కావని నమ్ముతూ, కాకూడదని కోరుతున్నాడు. నా మనస్సు". అని, చంద్రమ్మ వైపుచూస్తూ కూర్చోమన్నట్లు సైగజేశారు. చంద్రమ్మ కూర్చుంది.

చంద్రమ్మది నిండైన విగ్రహం ; చామన ఛాయ శరీరకాంతి. కోల ముఖం. దానిమీద పైసాఅంత కుంకుమ బొట్టు చూపరుల్ని ఇట్టే ఆకర్షించే ప్రత్యేకత కలిగినది. వయస్సు నలభై వరకూవున్నా చూసే వాళ్ళకి ముప్పైఏళ్ళదానిలాకనబడుతుంది. 'మన హేమను గురించి నీ అభిప్రాయ మేమిటి చంద్రా?"

ఆమెనలా పిల్వటం పట్టాభిగారికి అలవాటు అయింది. ఆత్మీయత, అనుబంధం ఉట్టిపడే ఆ పిలుపుకు కరిగి.పులకించి పోయిన చంద్రమ్మ అభ్యంతరం పెట్టలేదు. పైగా ఏదో అవ్యక్తానందం, సంతృప్తి పొందుతుంది- ఆయనలా పిలిచి నప్పుడల్లా!

"ఆమెకేం ! బంగారుబొమ్మ ! చిదిమి దీపం పెట్టుకోవచ్చు. గుణమంటారా? సందేహించటానికి వీల్లేదు."

"అవునా ? అలాంటి పిల్ల ఎవరితోనో ప్రేమ వ్యవహారం సాగిస్తోందిట.

"అ(... !" ఆశ్చర్యపోయింది చంద్రమ్మ.

"అంతేకాదు; వ్యవహారం ముదిరిందనీ, దోషులిద్దర్నీ ఈవేళ తొమ్మిదింటికి నాకు పట్టిస్తానని, ఏదేదో చెప్తున్నాడు కేశవుడు."

చంద్రమ్మ మాట్లాడలేదు. ఆలోచిస్తూఉండి పోయింది. క్షణంతర్వాత అంది, కేశవరావు బాబు చెప్పేడంటే ఆలోచించాల్సిందే !"

ఆ కారణాన మనసు మనసులో లేదు. గుండెల్లో దిగులుగా వుంది. ఏం చేయటమో పాలుపోవటంలేదు.

"చేయాల్సిందేమిటో ... ఏం చేయాలో నేను... చెప్పి... చెప్తాను గదా... అంటూ ఒక్క అంగలో గదిలోకి దూకేడు కేశవరావు

కేశవరావు ఎప్పుడూ అంతే. మేఘాల్లేని వర్షంలా. క్రొత్త రచయిత హృదయంలోని భావాలూ- మహోద్భృతంగా వస్తాడు. సాఫీగా మాట్లాడసాగితే గలగలా మాట్లాడేస్తాడు. ఏ మాత్రం ఆవేశం వచ్చినా గజిబిజిగా కలగాపులగంగా అర్ధం కాకుండా మాట్లాడతాడు. కేశవరావు చేతిలో ఒక ప్లాష్ కెమేరా. టార్చి లైటు వున్నాయి.

"తొమ్మిదింటికి గదా నీ ముహూర్తం" పట్టాభిగారు ప్రశ్నించారు.

"అవును...కాని... అది ... అ(హా(హా( దానికి పూర్వరంగం...ఇప్పుడు...ఇవాళ... ఇప్పుడే ప్రారంభమైంది...రండి చూపెట్తాను" కేశవరావుకి కాళ్ళునిలవటంలేదు. "రాక్ యన్ రోల్" డాన్స్ చేస్తున్నట్లుంది అతని అడుగుల విన్యాసం!

ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు చంద్రమ్మ, పట్టాభిగారు. పట్టాభిగారికి హృదయ చలనం అధికం కాసాగింది. ఆవేశంతో, ఆందోళనతో నరాలు బిగుసెక్కినై. ఆయన లేచినిలబడీ, నిలబడకుండానే, క్రింది హాల్లో "పెదబాబుగారూ' అన్న రంగయ్య కేక బిగ్గరగా వినపడింది. ఆతృతగా క్రిందికి దిగేరు ముగ్గురూ.

తనకంటబడిన దృశ్యాల్నిచూసి అప్రతిభులై పోయాడు పట్టాభిగారు. ఒక్క క్షణంపాటు ఆయన కళ్ళు బైర్లుక్రమ్మి, శరీరం చేష్టలు దక్కింది. ఆపాదమస్తకం చలవలు క్రమ్మినట్లయి, నిస్సహాయంగా క్రిందకూలబడి పోయేరు.

'మా(వయ్యా అంటూ కేశవరావు ఆయన ప్రక్కకువెళ్ళి మోకాళ్ళమీద కూర్చుని ఆయన ముఖంలోకి చూడసాగేడు. చంద్రమ్మ గబగబా లోపలికి వెళ్ళి గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఆయన ముఖాన చల్లింది.

—పట్టాభిగారు తేరుకున్నాడు, లేచికుర్చీలో కూర్చున్నారు. ఎదురుగా రంగయ్యలేడు. "రంగయ్యా!" ఇల్లదిరిపోయేటట్లు అరిచేరు.

"బాబూ" అంటూ ప్రక్కగదిలో నుంచీ

వచ్చేరు రంగయ్య.

"ముందా దౌర్భాగ్యుణ్ణి బయటికి పంపు..."

"డా...బూ..." సందేహంగా గొణిగేడు రంగయ్య.

"వీల్లేదు రంగయ్యా,వీల్లేదు, వాడీయింట్లో వుండటానికి అర్హుడుకాడు. నా గుండెల్ని కోసే ప్రశ్నలువేయక, వెంటనే వాణ్ని బయటికి పంపించేయ్ వెళ్ళు" అనిలేచి, తడబడుతున్న అడుగులతో తన గదిలోకి నడిచేరు.

'నా నమ్మకాన్ని మట్టిపాలు చేశాడు. ఏరి తెగించి, ఆ అవతారంతో ఇంటికే వచ్చాడు' పెదవులు బిగబెట్టి మంచంమీద కూలబడి పోయేరు. ఎదురుగా గోడను వ్రేలాడుతున్న కృష్ణుడి విగ్రహం నవ్వుతోంది. 'భగవాన్ నేనీ బాధ భరించలేను. అయిపోయింది ... ఇక నాకొక్కటేకోరిక ..త్వరగానాబ్రతుకు తెల్లవార నివ్వు భగవాన్! అని మనస్సులోనే దణ్ణం పెట్టేరు.

— గుండెల్లో సన్నగా పోటు ప్రారంభ మైంది."అబ్బా" అంటూ గుండెను పట్టాట్టుకుని మూలిగి ప్రక్కకు తిరిగేరు.

— గది గడపలో నిలబడిన చంద్రమ్మకి కళ్ళల్లో నీరు తిరిగింది! డాక్టర్ని పిలిపించాలి వెంటనే' అనుకుంటూ వెనక్కు తిరిగింది.

* * *

పట్టాభిగారి పరిస్థితి బాగాలేదు. మనో వ్యాధితో మంచమెక్కారాయన.తనగది బయటికి రావటానిక్కూడావీల్లేదన్నాడుడాక్టరు.ఉదయమూ, సాయంత్రమూవచ్చి చూచి వెళుతున్నాడు. గుండెపోటుకు ఏవేవో మందు లిస్తున్నాడు. ఆయన మందులకంటే సలహా ఉపకరిందేమో గాని, పట్టాభిగారు దాన్ని ఆచరించలేక పోతు న్నారు.

'మనస్సుకు విశ్రాంతి బాగా కావాలి. లేనిపోని ఆలోచనలు పెంచుకుని మనస్సు పాడుచేసుకోకండి అంటాడు డాక్టరు.

డాక్టరిచ్చిన సలహాని పట్టాభిగారు పాటించే ట్లు చేయాలని ఎంతగానో ప్రయత్నిస్తోంది చంద్రమ్మ. ఇరవై నాలుగు గంటలూ ఆయన మంచంవద్ద కూర్చుని భగవద్గీత చదివి వినిపిం చటం, వేళకు మందూ ఆహారమూ అంద జేయటం చేస్తూ ఆయన్ని కనిపెట్టుకుని వుండి, ఆయన మనసు పిల్లల ఆలోచన మీది నుంచి మళ్లించాలనీ చూస్తోంది.కాని ఆమె ప్రయత్నం ఫలించటంలేదు.

మంచంమీదపడుకుని తనలో తను ఏదేదో గొణుక్కుంటూ, పూటికి పదిసార్లు నిప్పులేనిదే పొగరాజుకోదు" అని వినపడీ వినపడనట్లు కలవరించసాగారు పట్టాభిగారు.

పదిరోజులు గడచిన తిరిగినై!ఈ పది



ఈత కొడదామని చిన్నకొలను గట్టుకో అమ్మాయొచ్చింది. బట్టలన్నీ విప్పి (స్విమ్మింగ్ డ్రెస్ మినహా) యింక ఈత కొట్టే సమయంలో ఓ డవాలా బంట్రోతు వచ్చి 'అమ్మా యిక్కడ ఈత కొట్టడానికి వీల్లేదు. ప్రభుత్వంవారు నిషేధించారు ఈ కొలనులో అన్నాడు వినయంగా. మరి యింతసేపూ చూస్తూన్నావుకదా మొదట్లో చెప్పి ఏడ్వకూడదూ అని కోపంగా అందా అమ్మాయి, బట్టలు విప్పడానికి నిషేధం ఏదీలేదన్నాడు అ సేవకుడు తడుముకోకుండా.



జయశ్రీ

రోజుల్లోనూ పట్టాభిగారు ఒకే ఒక్కసారి రంగయ్యను పిలిచి "వాడు వెళ్ళిపోయాడా, లేదా ?" అని ప్రశ్నించారు. సమాధానం తనకు సుముఖంగా ఉండటంతో మరేమీ అడక్కుండా ప్రక్కకు తిరిగేరు. కాని ఆయన కళ్ళల్లో సుళ్ళు తిరిగిన నీటిని చంద్రమ్మ కంట బడకుండా దాచుకోలేకపోయేరు.

ఈ పదిరోజుల్లోను కేశవరావు మామయ్యను చూడాలనీ, ఆయనతో మాట్లాడాలనీ ఆరుసార్లు ప్రయత్నించాడు. కాని, చంద్రమ్మ అతన్ని గది గుమ్మం దగ్గరే ఆపి, ఆ ప్రయత్నం నుంచీ విరమింపచేసిందతన్ని.

హేమ మొదటిరోజు మాత్రం తండ్రి గదిలోకి వచ్చింది: పరామర్శించటానికి పట్టాభిగారి కళ్ళు జాలిగా, బాధగా, మూగగా ఆమెను ఎన్నెన్నో ప్రశ్నలు వేసినై. వణుకుతున్న పెదవులతో ఆమె కళ్ళల్లోకి సూటిగా తండ్రి చూసిన చూపులకు హేమ నిరుత్తరురాలైంది. నేరస్థురాలిలా ఆమె చూపులు నేలకు వాలేయి. పట్టాభిగారి హృదయ చలనం అధికంకావటం గమనించిన చంద్రమ్మ హేమను బయటికి పంపింది.

హేమనుగురించి కేశవరావు చెప్పిన విషయాలకు సంబంధించిన సందేహం పట్టాభిగారిని పీడిస్తున్నదని, గ్రహించిన చంద్రమ్మ వారికా విషయం గుర్తురాకుండా చేయటానికి శతథా ప్రయాసపడింది. తనే కేశవరావును విషయాల్ని విపులంగా అడుగుదామనీ అనిపించిందిగాని. మనస్కరించలేదు. ఆ యింటి వ్యవహారాల్లో తనకెంత జోక్యం మనుషుల్తో ఎంత చనువూ వున్నప్పటికీ, తీరా అతనేమైనా అడ్డుప్రశ్నలు వేస్తే తన పనిఇరకాటాన పడుతుందని వూరుకుంది.

మర్నాడు ఉదయం—.

నీరసంగా కళ్లు తెరిచేరు పట్టాభిగారు. ఎదురుగా చాపమీద కూర్చుని పండ్లరసం తీస్తోంది చంద్రమ్మ. పట్టాభిగారు కొద్దిసేపు ఆమెవంక తదేకంగా చూసి దీర్ఘంగా నిట్టూర్చారు ఆయనహృదయమంతా చంద్రమ్మఎడ కృతజ్ఞతాభావంతో నిండిపోయింది,

చంద్రమ్మ ఆయన కాలకృత్యాలకు ఏర్పాట్లు చేసింది. ఆ తర్వాత పళ్ళరసం సేవించి పడుకున్నారు. పేపరు చూస్తుంటే మత్తుగా అరమూతబడినై కళ్ళు.

మాగన్నుగా పడుతున్న పట్టాభిగారి కళ్ళ ముందు—దృశ్యం, సినిమాలో రీలులా కదలాడ సాగింది,

తల్లి పోయేరోజున —

తానామె మంచం ప్రక్కనే కూర్చున్నాడు, అక్కడ మరెవ్వరు లేరు. తల్లికి మధ్యలో ఒకసారి స్పృహ రాగానే, చుట్టూ చూసి తనను దగ్గరికి పిల్చి నీరసంగా చెప్పసాగింది.

"కొందరి జీవితాలు విచిత్రమైన సంఘటనలతో ముడివేసుకుని వుంటాయి. ఆ సంఘటనలు ప్రత్యేకమైన కొన్ని పరిస్థితుల్లో తప్ప పైకి పొక్కవు. అలాంటి ఒక సంఘటనను నీకు చెప్తాను ... కూర్చో" మంది.

ఆమె చెప్పేది వింటూ కూర్చున్నాడు తను.

"మీ చిన్నమ్మ—అంటే నాకున్న ఒకే ఒక చెల్లెల్ని గురించి నీవు వినేవుంటావు. ఆమె ఒక అభాగ్యురాలై, స్త్రీలెవ్వరూ కోరరాని దౌర్భాగ్యపు మరణానికి గురయింది. అప్పుడని నమ్మి మనసిచ్చిన మగవాడు చేసిన మోసానికి ఆహుతయిపోయింది......?

లోకం ఆమె దోషాన్ని వ్రేలెత్తి చూపి ఆమెను అసహ్యించుకుంది. అయిన తండ్రికీ, కాని పరాయివాళ్ళకూ ఆమె రోసిపోయింది. బ్రతుకు బరువై, ఆమె ఆత్మహత్య చేసుకోవటానికి కొన్ని రోజుల ముందుగా ఒక పసిగందుకు జన్మనిచ్చి, మాతృత్వాన్ని పొందింది. ఈ విషయం తెలిసిన మా నాన్నగారు, నన్ను మా పుట్టింటిగడప త్రొక్కటానికి వీల్లేదని శాసించారు.

కన్నెగా బిడ్డతల్లికావటం మాచెల్లి దోషం కావచ్చుగాని, ఆమె విడిచి వెళ్ళినబిడ్డ ఈ లోకంలో బ్రతకటం నేరంకాదుగదా ? నాలో పెల్లుబికిన సహజమైనజాలి, సానుభూతి, రక్త స్పర్శలు - నన్నాపసిగందును పెంచి పెద్దచేసే

బాధ్యత స్వీకరించటానికి దోహదం చేశాయి. మీనాన్నగారికీ, మరెవ్వరికీ తెలియకుండా ఆ పిల్లను మాఊళ్ళో ఒక కరుణాత్మురాలు పెంచే ఏర్పాట్లు చేశాను. అసహాయురాలైన అబలను- అంతకన్న ఏం చేయగలను? — కాలగతిలో సంవత్సరాలుగడిగిపోయాయి. పిల్లపెద్దదయింది. ఇక ఆమెను నా కంటిముందే వుంచుకోవాలనే కోరికతో - గోప్యంగా - రంగయ్యకిచ్చి వివాహం చేయించాను. తెలిసిందా! ఆమె మీది మమకారాంతో ఇంతచేసిన నేనిక వుండబోను. ఈ సమయంలో నా కోరిక ఒక్కటే! — చంద్రమ్మను. నీ గౌరవానికి భంగం రాకుండానే కనిపెట్టి, ఆశ్రయమివ్వు!" .........

తల్లిపోయింది. తనలో చంద్రమ్మను గురించిన ఆలోచన పెరిగి, ఆమె మీద అత్యంతానురాగం. మమకారం కలిగేయి. ఆమెకు తనయింట్లో ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చేడు. లోకులందరూ తమను గురించి ఏ విధంగా అనుకున్నా, చంద్రమ్మకూడా తనంటే ప్రత్యేక శ్రద్ధతో - తన పట్ల తన పిల్లలపట్ల వాత్సల్యాన్ని చూపుతోంది. చిత్రమైన హృదయ సంబంధమేర్పడింది తమ మధ్య!

అలాంటి చంద్రమ్మ గత చరిత్రను ఎవరైనా ప్రశ్నిస్తే?—

"చంద్రా!" అంటూ గావుకేకపెట్టి లేచి కూర్చున్నారు పట్టాభిగారు.

గదివాకిట్లో కేశవరావుతో, హేమసుందరితో, "ఇప్పుడు కాదు. ఇంకో నాలుగు రోజులుండి మాట్లాడ వచ్చు వెళ్ళండి బాబూ" అంటున్న చంద్రమ్మ ఉలిక్కిపడి ఒక్క అంగలో గదిలో కొచ్చింది. ఆమె ననుసరించేరు హేమ, కేశవరావు.

ఆ ముగ్గుర్నీ చూసి, తననుతాను సంబాళించుకుని, "ఏంలేదు...ఏంలేదు..." అని సర్దుకు కూర్చున్నారు పట్టాభిగారు.

ఆయన వాలకాన్నిచూసి భయపడి పోయింది చంద్రమ్మ.

క్షణాల అనంతరం హేమను, కేశవరావును సాలోచనగా చూసేరు పట్టాభిగారు.

"మీ ఆరోగ్యం ఎలావుంది?" — కేశవరావు ప్రశ్న!

"ఒంట్లో కులాసాగా వుందా నాన్నగారూ?"—హేమ పరామర్శ!

పెదవి విరిచి వూరుకున్నారు పట్టాభిగారు. ఇంతలో ఆయనదృష్టి కేశవరావు చేతిలోవున్న కవరుమీద నిలచింది. ఏమిటన్నట్లు చూసేరు.

కేశవరావు కవరును ఆయనకందిస్తూ, "నే చెప్తే ఆవేళ నమ్మలేకపోయారు. ఇదిగో ప్రత్యక్ష సాక్ష్యం ఇంకా కావాలంటే హేమనే అడగండి. ఆమె ఇప్పుడు మీ దగ్గఱకొచ్చింది తన వివాహం గురించి అడిగేటందుకే!" అన్నాడు.

చంద్రమ్మ కళ్ళల్లో భయం, కేశవరావుమీద కోపం ద్యోతకమయ్యాయి

పట్టాభిగారు కవరు తెరిచి చూసేరు. అందులోని ఫోటో వైపు చూసిన ఆయన అచేతనులైపోయారు.

—"పొగడచెట్టుక్రింద పరపురుషుడి బాహువుల్లో - అతని పెదవులకు తన పెదవులానిస్తున్న హేమ!'

"నే నా ఫోటో తీయటం ఒక విధంగానేర...

—"నిజమే నాన్నగారూ... నేను వారిని..."

---

రైలుస్టేషన్‌లో పెట్టె పట్టుకుపోతుండగా పట్టుకొని అరెస్టుచేసి కోర్టులో పెట్టారు గజదొంగ వీరయ్యని. జడ్జీగారు ప్రశ్నిస్తూ. ఆ పెట్టెలో ఏమిటుంది అని అడిగాడు. చూస్తేకదూబాబూ! పెట్టి ముట్టీముట్టుకోగానే వరిగెత్తుకొచ్చి పట్టుకొన్నారు. నేను మూత్తైనా తెరవలేదు అన్నాడు అమాయకంగా.

కేశవరావు, హేమల మాటలు పట్టాభిగారి చెవులకు సోకలేదు.

'హే...మ్...'—పట్టాభిగారి గొంతు మూగబోయింది.

ఆయన స్పృహకోల్పోయారు.

డాక్టరుకోసం పరిగెత్తాడు కేశవరావు!

కళ్ళనిండిన నీళ్ళతో, గుండెల్లో గుబులుతో పట్టాభిగారి మంచం దగ్గఱకు చేరింది. చంద్రమ్మ!

దోషిలా తలవంచుకుని ప్రక్కన నిలిచింది హేమ!

* * *

కోల్పోయిన స్పృహనైతే తిరిగి పొందకలిగారుగాని, వెనుకటి స్థయిర్యమూ, గాంభీర్యమూ తిరిగి పొందలేకపోయారు పట్టాభిగారు.

ఆయన మనసు తీరని వేదనతో వేగిపోతోందిప్పుడు. హృదయం ఆరనిమంటతో కమిలిపోతోంది. అప్పటివరకూ అదనుకోసం పొంచి కూర్చున్నట్లుగా జర ఆయన్ని లొంగదీసుకుంది. ముఖంలో ఖర్చస్సు మరుగున పడుతోంది. ఎండినఆకులా శరీరం ముడతలు పడసాగింది.

ఇన్నాళ్ళు పలుగాకులై తననూ, తన సంతానాన్నీ అడిపోసుకుంటుంటే, వాటిని నమ్మక త్రోసి పుచ్చుకుని ధీమాగా తిరిగిన ఆయనలో ఇప్పుడు భీరుత్వం చోటుచేసుకుంటోంది. ఆయనిప్పుడు రంగయ్య, చంద్రమ్మనుమినహా ఎవరినీ చూడటానికిగాని, ఎవరితోనూ, మాట్లాడటానికిగానీ యిష్ట పడటంలేదు. కాగా, తననమ్మకాల్ని వమ్ము చేసినందుకు తన కుటుంబ పరువు మర్యాదల్నిమంటకలిపినందుకు తనసంతానంపై భరింప నలవిగానిద్వేషం, అసహ్యం ఆయనలో ప్రబలి పోయాయి.

"అవును. నా ఆశల్ని, ఆశయాల్ని, అంచనాలనూ తారుమారు చేసిన ఈ ప్రబుద్ధులపై నేనెందుకు జాలిచూపాలి? నా పరువు మర్యాదలకూ, వంశగౌరవానికీ ప్రతీకలుకాని, కాలేని సంతానం నా ఐశ్వర్యానికి వారసులెలా అవుతారు? జీవితపు విలువ గుర్తెరిగి ప్రవర్తించలేని అంధులకు నా ఆస్థి సంక్రమించటం నేను సహించలేను."

తనలోతనే అనుకున్నా, ఆయన భావాలు ప్రయత్నంగామాటలరూపంలో వ్యక్తంకావటం అప్పుడే అక్కడికి వచ్చిన చంద్రమ్మ వినటం

---

40 వ ఏటలో డాక్టరు పాసయిన సుబ్బారావు ప్రయివేట్ ప్రాక్టీస్ పెట్టాడు. కొంచెం లౌకికం తక్కువ అతనికి లేకపోతే యిప్పుడు పాసవడమేమిటి ఎప్పుడో పాసయిందును అంటాడు. ఓనాడు డాక్టరుగారికి తెలిసినాయన రోడ్డుమీద కనిపించాడు. వెంటనే కుశల ప్రశ్నలూ అవీ వేసి ఏమిటో సార్, మామీద బొత్తిగా దయలేదు. మమ్మల్నెలా బతకమన్నారు. చిన్నచూపు చూస్తే మీరు మమ్మల్నన్నాడు వెంటనే జవాబు చెప్పకుండావెళ్ళిపోయాడా పెద్దమనిషి కోపంగానూ.

జరిగిపోయింది.

ఆమెగుండెల్లో రాయిపడింది. వృద్ధాప్యంలో ఆయనకు కలిగిన ఈ సంతాపానికి కృద్ధుడై ప్రతిగా ఆయన నిజంగానే నారాయణకుప్రభుత హేమకు ఏమీలేకుండా యావదాస్థినీ ఏ అనాధాశ్రమానికి వ్రాస్తాడోనని భయంకలిగింది. ఆయన ప్రయత్నాన్ని తానువిరమింప జేయదనే నమ్మికలేక పోయినా, తన ప్రయత్నం తాను చేయడం-తన కనీసధర్మంగా భావించి మెల్లగా ఆయన వద్దకు చేరింది.

—"పిల్లలు ... ఏదో ... తెలిసీ తెలియక" అంటూ ఏదో చెప్పబోయింది,

పట్టాభిగారు ఆమెను వారిస్తూ "దారి తప్పిబోయే మనిషిని రక్షించవచ్చుగాని, ఊబిలో దిగిన మనిషిని పైకి లాగలేము చంద్రా? ఎవరి అనుభవం వారికి కనువిప్పు అయి తీరుతుందని పశ్చాత్తాపాగ్నిలో దహించుక పోవాలి...పోనీ" అన్నారు.

పొంగివచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ ఆయన కంఠంవరకూ రగ్గుకప్పి ఇవతలకి వచ్చింది చంద్రమ్మ.

తన నిర్ణయాన్ని గురించి ఆలోచిస్తూ పడుకున్నారు పట్టాభిగారు.

---

ప్రక్కింటి ఆసామీ పెంపుడుపిల్లి మీద అప్పారావు పొరపాటున పడితే పిల్లికాస్తా చచ్చి ఊరుకొంది. పొరపాటుకదా పాపం మనకేది చుట్టుకోదు లెమ్మని ప్రక్కింటాయన దగ్గరకెళ్ళి యిలా అయిందీ దానివల్ల మీకేమైనా నష్టం కలుగుతే యిచ్చుకొంటానన్నాడు ఆయన ఆలోచించి సార్ మా యింట్లో ఎలుకలు జాస్తిగా ఉన్నాయిసార్ అందుకోసం ఎలుకలు అవి ఎలాగైనా మీరు పంపించేస్తే అదే పదివేలన్నాడు.